మదనమంత్రములెల్ల మరి చెవిలోనఁ జెప్పి
మొదల నఖాంకురపుముద్రలు వెట్టి
పదమారులుఁ దమ్ములప్రసాదములు వెట్టి
వుదుట సంసారబ్రహ్మ ముపదేశించేరు. ॥ పురు ॥

బడలించి అనంగపరవస్తువును జూపి
కడపట విరక్తిఁ గడు బోధించి
తడవి శ్రీవేంకటేశు దాసులఁ దప్పించి
వుడివోని జీవులకు నుపదేశించేరు. ॥ పురు ॥ 18

గుజ్జరి

ఇంతేపో వారివారి హీనాధికములెల్ల
సంతాన తా మేవాటిభాగ్యము నాపాలే. ॥ పల్లవి ॥

అందరిలో దేవుఁడుండు అందధికులు గొందరు
కొందరు హీనులై కుందుదు రింతే
చెంది వీచేగాలోకవే చేసిపంటా నొకవే
పొంది గట్టికొలుచుండి [1] పొల్లు కడఁబడును. ॥ ఇంతే ॥

పుట్టుగందరి కొకవే భూమిలో యేలికలును
వెట్టిబంట్లుఁ గొందరై వీఁగుదు రింతే
చుట్టి వరిగురుమతో జొన్నగింజ సరిదూఁగు
తెట్టలై మేలొకటికి తీలొకటికాయ. ॥ ఇంతే ॥

కోరి శ్రీవేంకటపతికుక్షిలోనే లోకములు
ఆరయఁ [2] గిందెడు మీఁదెడై వున్నవింతే
యీరీతి నితనిదాసు లెక్కిరి పొడవులకు
తారి కిందిక దిగిరి దానవులై కొందరు ॥ ఇంతే ॥ 14

---

1. 'పొల్లుగడఁ' రేకు. 2. "గిందేడు మీఁదేడై" పూ. ము; పా. కిందెడు=కిందికి దిగినవి. మీఁదెడు=పైకెక్కినవి.

పర్విన జీవుల భావించిచూచిన
సర్వాంతరాత్ముఁడు సర్వేశుఁడే
పుర్విని వెలువల నుండినయాతఁడు
నిర్వహించె నీనీరజాక్షుఁడే. ॥ ఆత ॥

చన్నకాలమున మన్నకాలమున
నున్నవాఁడు యీావుపేంద్రుఁడే
కన్నులెదుట నిఁకఁ గలకాలంబును
అన్నిటా శ్రీవేంకటాధీశుఁడే. ॥ ఆత ॥ 289

రేకు 251 ముఖారి

హేయము తనవాసన తేలమానును
చీయన్న మాన దిదే చెప్పరానిమాయ. ॥ పల్లవి ॥

జంగిలిమనుజునకు సరుసఁ జాపమే చవి
అంగవించవలదంటే నగ్గలమౌను
ముంగిట నిల్లాలుండఁగ ముట్టఁగోరుఁ బరస్త్రీల
యెంగిలి కిఁకెండు సరె యిదివో మాయ. ॥ హేయ ॥

పరగినజీవునికి పంచేంద్రియాలే సుఖము
ధర నెంతగాలమైన తనివిలేదు
సిరులు దనకుండినాఁ జేయిచాఁచుఁ బరులకు
యిరువు లెరఁగరాదు యిదివో మాయ. ॥ హేయ ॥

శ్రీవేంకటేశ్వరుఁడు చేరి యాత్మలో నుండఁగ
భావించు నితనికృప ఫలించునాఁడు
పూవువంటి సంసారము పొదుగుకవుండఁగాను
ఆవటించుఁ బుణ్యఫలా లదివో మాయ. ॥ హేయ ॥ 290

గుజ్జరి

చెప్పఁగా నెఱఁగరా చేరి వేదవ్యాసులు
తప్పక చేతులెత్తి దైవ మితఁ డన్నది. ॥పల్లవి॥

యిరవుగా నెఱఁగరా యెల్లదేవతలలో
పొరిఁ గృష్ణుఁడు అగ్రపూజ గొన్నది
తిరమై తెలియరా యీదేవుని పాదపూజ
హరునిశిరసుమీఁద నమరివుండినది. ॥చెప్పఁ॥

యింకా నెఱఁగరా యితని రామమంత్రము
తెంకినుండి హరుఁ డుపదేశించేది
పొంకమిదెరఁగరా భువిమీఁద శరభము-
మంకుదనఁ మెల్లఁ దీర మానిపివేసినది. ॥చెప్పఁ॥

చూచియు నెఱఁగరా సొరిది శ్రీవేంకటాద్రి-
వేచినవరములెల్లాఁ నియ్యఁగాను
కాచేదెఱఁగరా ఘనుడితఁ డెవ్వరైనా
చేచేత శరణంటేఁ జేకొనేబిరుదు. ॥చెప్పఁ॥ 351

వసంతవరాళి

వెలుగఁగఁ బెలుగఁగఁ బెద్దల మైత్రిమి నేము
కలకలలేకాని కడగంటలేదు. ॥పల్లవి॥

వరి నిన్న భుజించి చాలునన్నయన్నమే
అరిది నేఁడప్పటిని నాస రేఁచీని
ధరలో రాతిరి గూడి తనిసినసతులే
వరగ నప్పటిని విశ్రాంతి రేఁచీని. ॥వెలు॥

జననిగర్భములోన చక్కఁగా మునిఁగినట్టు
మునుకొని నిద్దురను మునిఁగివున్నారమయ్య
చనవునఁ గర్మమనేజలధిలో మున్నట్టు
ధనధాన్యాలనడుమఁ దగిలివున్నారమయ్య. ॥ఏఁటి॥

పేదవాఁడు నిధిగని పెక్కువ బతికినట్టు
గాదిలి శ్రీవేంకటేశుఁగని చెలఁగితిమయ్య
యీదెస ౧ మొక్కేదైవ మెదురుగావచ్చినట్టు
ఆ దేవుఁడే మాకు నంతరాత్ముఁ డాయనయ్య. ॥ఏఁటి॥ 385

బౌళి

సాసముఖా ౨సదె సాసముఖా
ఆసలపరివారము అవధారు దేవా. ॥పల్లవి॥

మత్తిలి జీవుఁడనేటిమహిమగలుగురాజు
చిత్తమనియెడిపెద్దసింహాసనమెక్కి
ఒత్తితోఁ బంచేంద్రియపుపరివారము గొలువ
చిత్తజుపారుపత్యము సేసీనిదివో. ॥సాస॥

కడుమదించినహంకారమనేయేనుగపై
యెడనెడ నెక్కి తోలీనదె జీవుఁడనురాజు
బడిబడిఁ గర్మములబోఁజులు దీర్చరో
వెడమాయపట్టణపువీధుల నేఁగీని. ॥సాస॥

మించినసంసారమనేమేడలో నేకాంతమున
పొంచి జీవుఁడనేరాజు భోగము భోగించఁగా
అంచెల శ్రీవేంకటేశుఁడనేదేవుఁడు వచ్చి
మంచితనమునఁ దానె మన్నించె నదివో. ॥సాస॥ 386

౧. "యీదెస మొక్కె దైవ మెదురుగా" పూ. ము. పా. యతిభంగము.
౨. 'సదె' పూ. ము. పా. ఈపాఠవిచారణ మా. ప్రథమసంపుటముపీఠిక (1980)

కడలేనినిట్టూర్పుగాలి విసరఁగాను
జడియుఁ గోరికలనేచాపలెత్తి
అడిబరవుగ మాయ అందునిండా నించుకొని
యెడతాఁకె జీవుఁడనేయోమరకాఁడు ॥ కాంత ॥

అలర శ్రీవేంకటేశుఁడని యెటిచూలిమి
నలుదిక్కులకు నోడ నడపఁగాను
ములిగె ధర్మార్థకామమోక్షధనము గడించి
పలుమాఱు జీవుఁడనేబలుమరకాఁడు. ॥ కాంత ॥ 388

రేకు 268 లలిత

చంకగుదియ యిదే శరణార్తి నే నిదే
తెంకి నాభావము దేవుఁడే యెఱుఁగు. ॥ పల్లవి ॥

కోరెడిచిత్తము కోరిక మానదు
వైరాగ్యము నే వదలను
యీరితి దినములు యిట్లనే కడచీ
తేరినపను లేక దేవుఁడే యెఱుఁగు ॥ చంక ॥

తగుసంసారము తనువునఁ బెనఁగీ
వెగ్గలై మోక్షము వెదకేను
పగటున రెంటాఁ బరగినజీవుఁడు
తెగువలుఁ దగుల్లమి దేవుఁడే యెఱుఁగు. ॥ చంక ॥

పంచేంద్రియములు పారీ నిక్కడ
పెంచఁ బెద్దనై పెరిగేను
అంచెల శ్రీవేంకటాధిపుఁ గొలిచితి
దించనియీమాయ దేవుఁడే యెఱుఁగు. ॥ చంక ॥ 389

| రాగములు | సంకీర్తనసంఖ్యలు |
| --- | --- |
| లలిత | .... 11, 15, 18, 19, 29, 52, 57, 67, 76 98, 114, 118, 121, 180, 184, 152 168, 169, 172, 180, 184, 190, 198 197, 199, 208, 288, 261 268, 270 808, 814, 828, 827, 880, 888, 871 872, 874 878, 888, 884, 889, 890 895, 416, 417, 425, 426, 481, 482 487, 444, 446, 448, 458, 460, 470 478, 481, 492, 526, 586, 589, 544 546, 552, 578, 575, 579. |
| వరాళి | .... 9, 70, 91, 128, 187, 204, 249, 288 298, 818, 828, 414, 478, 490, 515 556, 568. |
| వసంతం | .... 495. |
| వసంతవరాళి | .... 84, 141, 248, 852, 588. |
| శంకరాభరణం | .... 28, 25, 41, 46, 78, 110, 181, 187 149, 157, 168, 185, 242, 280, 289 816, 886, 860, 882, 421, 480, 489 477, 480, 514, 529, 542, 557, 565 572. |
| శుద్ధవసంతం | .... 69, 185, 218, 822, 867, 450, 465 474, 485, 587, 555, 582. |
| శ్రీరాగం | .... 28, 59, 82, 155, 165, 209, 842 866, 445, 482, 505, 564. |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఇదిగాదది | గుండక్రియ | 312 |
| ఇదిగాన | లలిత | 130 |
| ఇదినమ్మలేఁడు | మంగళకౌశిక | 375 |
| ఇది యెఱిఁగిన | దేసాళి | 524 |
| ఇదెచాలదా | వరాళి | 490 |
| ఇదెచిక్కెను | బౌళి | 397 |
| ఇదె నీకన్నుల | మంగళకౌసిక | 182 |
| ఇన్నిటాశ్రీహరి | లలిత | 425 |
| ఇన్నిటికి | వరాళి | 128 |
| ఇన్నిటిమూలంబీశ్వరుఁడా | మలహరి | 296 |
| ఇన్ని దేహాము | దేసాళం | 84 |
| ఇన్నియుముగిసె | సాళంగనాట | 87 |
| ఇవ్వలవెదకి | లలిత | 308 |
| ఇహపరములకు | సామంతం | 545 |
| ఇహపరములు | సాళంగనాట | 380 |
| ఇహముఁబరము | వసంతవరాళి | 84 |
| ఈతఁడు | పాడి | 271 |
| ఈతఁడే | దేసాళం | 188 |
| ఈతగవే | సామంతం | 97 |
| ఈతనివెఱఁగ | లలిత | 586 |
| ఈమాటవిని | సాళంగనాట | 56 |
| ఈయపరాధ | కన్నడగౌళ | 269 |
| ఉడివోని | శంకరాభరణం | 110 |
| ఉన్నచోనే | శంకరాభరణం | 78 |
| ఉవిదలాల | ముఖారి | 285 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఎట్టు మోసపోతి | శంకరాభరణం | 41 |
| ఎట్టు వలసినా | మాళవిగౌళ | 45 |
| ఎట్టు వలసినా | బౌళి | 305 |
| ఎట్టువేగించీ | నాగవరాళి | 215 |
| ఎట్టోకో | గుండక్రియ | 547 |
| ఎదిరించి | రామక్రియ | 186 |
| ఎదుటనే | దేవగాంధారి | 278 |
| ఎదురులేక | దేసాళం | 401 |
| ఎదురేది | పాడి | 92 |
| ఎన్నఁడిఁక | దేసాక్షి | 440 |
| ఎన్నఁడు దీరవు | బౌళి | 348 |
| ఎన్నఁడు దీరీ | దేసాళం | 50 |
| ఎన్నఁడుదెలిసే | శంకరాభరణం | 336 |
| ఎన్నఁడునేనిఁక | బౌళి | 88 |
| ఎన్నఁడుమంచివాఁడ | సామంతం | 71 |
| ఎన్నఁడుమానవు | గుజ్జరి | 85 |
| ఎన్నఁడు వివేకించే | వరాళి | 204 |
| ఎన్నఁడోకోనేఁదెలిసి | దేవగాంధారి | 80 |
| ఎన్నఁడోకో బుద్ధెరిఁగి | దేవగాంధారి | 285 |
| ఎన్నికై శ్రీవేంకటేశుఁడి | హిందోళవసంతం | 262 |
| ఎన్నిచందముల | కేదారగౌళ | 427 |
| ఎవ్వరము | దేసాళం | 588 |
| ఎవ్వరిదూరఁగఁబోటు | మలహరి | 396 |
| ఎవ్వరిదూరఁగనేల | సామంతం | 406 |
| ఎవ్వరివసము | ముఖారి | 225 |

